

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 17-02-2025 | సంపుటి - 21 | సంచిక -299 | రూ : 4 | పేజీలు: 8




# ఏసీ గదులు దాటి వెళ్లట్లేదు

- క్షేత్రస్థాయిలో పనిచేయాలంటున్నా కొందరు అధికారులు వినట్లేదు
- అసంతృప్తిగా ఉంది.. వారి తీరు మారాలి
- నిబద్ధతతోనే గుర్తింపు వస్తుంది: సీఎం రేవంత్‌రెడ్డి
- విశ్రాంత ఐఏఎస్ గోపాలక్రిష్ణనాయుడి స్వీయచరిత్ర పుస్తకావిష్కరణ



హైదరాబాద్, ఖైరతాబాద్: ''నాయకులు వస్తుంటారు.. పోతుంటారు. ఏళ్ల పాటు సేవలందించే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ.. జనం ప్రయోజనాల కోసం ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉంది'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నోట్ ఫైల్ సిద్ధం చేయడానికే పరిమితం కాకుండా రాజకీయ నాయకుల ప్రతి ఆలోచన, ప్రకటనలో మంచి చెడులను విశ్లేషించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి మెమోయిర్ ఆఫ్ ఎ సివిల్ సర్వెంట్' పేరిట విశ్రాంత ఐఏఎస్ గోపాలక్రిష్ణనాయుడు రచించిన స్వీయచరిత్ర పుస్తకాన్ని ఆదివారం బేగంపేటలోని ఐఏఎస్ అధికారుల ఇన్‌స్టిట్యూట్‌లో ముఖ్యమంత్రి

తరువాయి 2లో

## నేడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా

# భారీగా వేడుకలు

- తెలంగాణ భవన్‌లో ఏర్పాట్లు పరిశీలించిన తలసాని

హైదరాబాద్: భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేశారు. అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎక్కడికక్కడ ఘనంగా జరుపుకోవడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యాయి. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం తలసాని పరిశీలించారు. కేసీఆర్ నిలువెత్తు చిత్రపటాలు, ఫ్లెక్సీలు, గులాబీ తోరణాలతో తెలంగాణ భవన్‌ను అలంకరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలం నుంచి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ అందించిన సేవలను ప్రతిబింబించేలా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. ''డప్పు కళాకారులు, గిరిజన వేషధారణ నృత్యాల ప్రదర్శన, కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, కేసీఆర్ జీవిత, రాజకీయ ప్రస్థానంతో కూడిన ప్రత్యేక డాక్యుమెంటరీ ప్రదర్శన ఉంటుంది. 71వ జన్మదిన సందర్భంగా 71 కిలోల

తరువాయి 2లో



# పెద్దగట్టు జన'జాతర' షురూ..



2లో



2లో

## రైలు, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే తొక్కిసలాట

- తోసుకొచ్చిన వారిపై మెట్లమీద నుంచి జనం జారిపడటంతో ప్రమాదం
- 18కి చేరిన మృతుల సంఖ్య
- రూ.10 లక్షల చొప్పున పరిహారం

## మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం..

# అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ



2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై

# అన్ని వర్గాల్లోనూ నిరాశ



- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

సుబేదారి : రాష్ట్రంలో జరిగే రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా బలపర్చిన అభ్యర్థులే విజయం సాధిస్తారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యకర్తలతో సన్నద్ధత సమావేశానికి ఆదివారం హనుమకొండకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ''రాష్ట్రంలో విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల వారూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నారు. హామీల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. విద్యారంగ సమస్యలను పట్టించుకోని

తరువాయి 2లో

## సమయం లేదు..

# సమన్వయంతో పనిచేయండి

- కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్ లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ''ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు

తరువాయి 2లో




## సీసీ కెమెరాల సాక్షిగా

# వంశీ కుట్రలు బట్టబయలు

- సత్యవర్ధన్ రాకపోకలు, తరలింపు.. సీసీ కెమెరాల్లో నిక్షిప్తం
- పోలీసుల చేతికి హైదరాబాద్‌లోని ఇంటి వద్ద ఫుటేజీలు
- రేపు విజయవాడ జైలులో వంశీని కలవనున్న జగన్



అమరావతి: గన్నవరం తెదేపా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన సత్యవర్ధన్‌పై దాడి, కిడ్నాప్ వ్యవహారంలో వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అతని అనుచరుల ఆగడాలన్నీ సీసీ కెమెరాల సాక్షిగా బయటకు వస్తున్నాయి. బాధితుడిని హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ ఇంటికి తీసుకెళ్లడం, మరుసటి రోజు కారులో విశాఖ తరలించడంతో పాటు విజయవాడ కోర్టుకు తీసుకొచ్చిన దృశ్యాలు సైతం ఆయా ప్రదేశాల్లోని సీసీ కెమెరా ఫుటేజీల్లో నిక్షిప్తమయ్యాయి. వీటితో పాటు వంశీ పాత్రను నిరూపించే సాక్ష్యాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఫోన్ దొరక్కపోవడంతో మిగిలిన ఆధారాలపై దృష్టి పెట్టారు. ఈ కేసులో 12 మందిని నిందితులుగా చేర్చగా, ఇప్పటికే ఐదుగురిని అరెస్టు చేశారు. ఏ2గా కొమ్మా కోట్లు, ఏ3 భీమవరపు యతీంద్ర రామకృష్ణ అలియాస్ తేలప్రోలు రాము, ఏ5 ఓలుపల్లి రంగా, ఏ6 వజ్రకుమార్, ఏ9 ఎర్రంశెట్టి రామాంజనేయులు,

తరువాయి 2లో

# ఏపీ గదులు దాటి వెళ్లట్లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "గతంలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో శ్రమించేవారు. ప్రజలు అంతే గొప్పగా వారి గురించి మాట్లాడుకునేవారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశిస్తున్నా కొందరు అధికారులు వినని పరిస్థితి. వారు ఏసీ గదులను విడిచి వెళ్లడం లేదు. ఈ విషయంలో నేను అసంతృప్తిగా ఉన్నా. అధికారుల ఆలోచన విధానంలో మార్పులు రావాలి. నిబద్ధతతో పనిచేసే వారికి గుర్తింపు తప్పనిసరిగా ఉంటుంది. మంత్రుల విద్యార్హతలు, నేపథ్యానికి.. వారికి కేటాయించే శాఖలకు సంబంధం ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో అధికారులే చొరవ తీసుకొని తప్పొప్పులను విశ్లేషించి హెచ్చరించాలి" అని సీఎం పేర్కొన్నారు.

* **అలాంటి అధికారులే ఆదర్శం**

"తన అనుభవ సారాన్ని పుస్తక రూపంలో తీసుకురావడంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలక్రిష్ణనాయుడు విజయవంతమయ్యారు. ఉద్యోగ జీవితంలో 1962లో ప్రవేశించిన ఆయన నెహ్రూ నుంచి నరేంద్రమోదీ వరకు దేశ ఆర్థిక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షి. ఈ పుస్తకం చదవడం ద్వారా ఉన్నత సేవలు అందించేలా ఉద్యోగులకు ప్రేరణ కలుగుతుంది. నిబద్ధత కలిగిన శంకరన్, ఎంతటి రాజకీయ నాయకుడైనా ఒక చట్రంలో పనిచేసేలా ఎన్నికల సంస్కరణల్లో కీలకపాత్ర పోషించిన టి.ఎన్.శేషన్, దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి" అని రేవంత్‌రెడ్డి ఉద్యోగులకు సూచించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారులతో యువ ఐఏఎస్‌లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సీఎస్ శాంతికుమారిని సీఎం ఆదేశించారు.

* **ఎన్టీఆర్ పెట్టిన పేరు 'గోదావరి గోపాలక్రిష్ణ'**

సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. గోపాలక్రిష్ణనాయుడికి దాదాపు 400 అవార్డులు వచ్చాయని చెప్పారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. చైనాతో యుద్ధం తర్వాత క్లిష్టమైన పరిస్థితుల మధ్య యువ ఐఏఎస్ అధికారిగా గోపాలక్రిష్ణనాయుడు అస్సాంలో సేవలందించారని, పదవీ విరమణ తర్వాత సైతం ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. రచయిత, గోపాలక్రిష్ణనాయుడు స్పందిస్తూ.. "నేను వాణిజ్యపన్నులశాఖ అధికారిగా ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పిలిచి గోదావరి ఫెర్టిలైజర్స్ పెడుతున్నామని, ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని చెప్పారు. అక్కడ ప్రారంభోత్సవంలో గోదావరి గోపాలక్రిష్ణ అని నాకు ఎన్టీఆర్ నామకరణం చేశారు. ప్రజలూ అదే పేరుతో పిలిచేవారు. త్వరలో మేనేజ్‌మెంట్ తంత్రాస్ పేరుతో మరో పుస్తకం తీసుకొస్తా. మా గ్రామం కొడగల్ కోసం గూగుల్‌లో సెర్చ్ చేసిన ప్రతిసారీ కొడంగల్ అని వస్తోంది. అందుకు కారణం సీఎం రేవంత్‌రెడ్డి" అంటూ చమత్కరించారు. కార్యక్రమంలో గోపాలక్రిష్ణనాయుడు భార్య సుజాత, విశ్రాంత ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జన 'జాతర' షురూ..

నల్గొండ, చివ్వెంల, కోదాడ : ఓ లింగా.. ఓ లింగా.. అంటూ అశేష భక్తజనుల దైవనామస్మరణతో లింగమంతులస్వామి జాతర ప్రాంగణం మారుమోగింది. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లిలో రెండేళ్లకొకసారి ఐదురోజులపాటు జరిగే పెద్ద(గొల్ల) గట్టు జాతర ఆదివారం రాత్రి వైభవోపేతంగా ప్రారంభమైంది. తొలి అంకమైన దేవర(అందనపు చౌడమ్మ) పెట్టెకు తొలుత సూర్యాపేట గ్రామీణ మండలం కేసారంలో యాదవ సంప్రదాయంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ పెట్టెను మేళతాళాలు, భేరీలు మోగిస్తూ అత్యంత భక్తిప్రపత్తులతో యాదవ భక్తులు, హక్కుదార్లు, పూజారులు ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి పెద్దగట్టుకు చేర్చారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడుల నుంచి పెద్దఎత్తున భక్తులు తమ మొక్కులు సమర్పించేందుకు అర్ధరాత్రి గట్టుకు చేరుకున్నారు. సోమవారం ఉదయం నుంచి లింగమంతుల స్వామికి బోనాలు సమర్పించడం, ముద్దెరపోలు, జాగిలాలు పోయడం వంటి క్రతువులు నిర్వహించనున్నారు.

* **వాహనాల దారి మళ్లింపుతో కోదాడలో రద్దీ**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఆదివారం లింగమంతుల జాతర ప్రారంభం కావడంతో జాతీయ రహదారిపై వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను కోదాడ నుంచి హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారి మీదకు వెళ్లేలా మళ్లిస్తున్నారు. కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ పైవంతెన వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దారి మళ్లింపుతో రద్దీ ఏర్పడి కోదాడలో ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు నిదానంగా కదులుతున్నాయి. అలాగే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే వాహనాలను నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి వద్ద దారి మళ్లిస్తున్నారు. అదనంగా 20 కి.మీ. ప్రయాణించాల్సి వస్తుందని వాహనదారులు చెబుతున్నారు.

# సీసీ కెమెరాల సాక్షిగా వంశీ కుట్రలు బట్టబయలు

(మొదటిపేజీ తరువాయి)

ఏ11 చేబ్రోలు శ్రీను, ఏ12 వేణు ఆచూకీ కోసం రెండు బృందాలు హైదరాబాద్‌లో గాలిస్తున్నాయి. వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయడంతో బంధువులు, సన్నిహితులకు వచ్చే కాల్స్‌పై నిఘా పెట్టారు. వీరిలో కీలక నిందితులు రంగా, కోట్లు, రాము దొరికితే కేసు కొలిక్కివచ్చే అవకాశముంది. వంశీ కస్టడీ పిటిషన్ సోమవారం న్యాయాధికారి ముందుకు రానుంది.

* **బాధితుడి వాంగ్మూలం రికార్డు**

గన్నవరంలోని తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదును ఉపసంహరించుకునేలా సత్యవర్ధన్‌ను అతని బంధువు వజ్రకుమార్ ద్వారా ఒత్తిడి తెచ్చి ఒప్పించినట్లు తేలింది. పోలీసులకు ఈ విషయాన్ని సత్యవర్ధన్ పూసగుచ్చినట్లు వివరించినట్లు తెలిసింది. తనను కిడ్నాప్ చేశాక ఏరోజు ఎక్కడెక్కడ ఉంచింది, ఎలా తీసుకెళ్లింది వివరంగా చెప్పారు. పోలీసులు సోమవారం అతన్ని కోర్టుకు తీసుకెళ్లి న్యాయాధికారి సమక్షంలో మరోసారి వాంగ్మూలం రికార్డు చేయించనున్నారు. ఇక, బాధితుడు చెబుతున్న విషయాలను పోలీసులు సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా, ఆధారాలు సరిపోలాయి. హైదరాబాద్‌లోని వంశీ ఇంటికి వెళ్లిన ప్రత్యేక బృందం.. అక్కడి సీసీ కెమెరాల ఫుటేజీలను స్వాధీనం చేసుకుంది. అందులో వంశీ అనుచరులు సత్యవర్ధన్‌ను తీసుకొస్తున్న దృశ్యాలు ఉన్నాయి. వంశీ అనుచరులు రెండు కార్లలో ఈనెల 10న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సత్యవర్ధన్‌ను విజయవాడలోని నగర న్యాయస్థానాల సముదాయంలోకి తీసుకెళ్లారు. మూడో అంతస్తులోని ఎస్సీ, ఎస్టీ కోర్టు వద్ద కక్షిదారుల హడావుడి ఉండడంతో కిందే కారులో 3.30 వరకు వేచి ఉన్నారు. జనసంచారం తగ్గాక అతన్ని కోర్టులోకి పంపించి, తమకు అనుకూలంగా వాంగ్మూలం ఇచ్చిన తర్వాత వెంటనే కారు ఎక్కించుకొని హైదరాబాద్ బయల్దేరారు. రాయదుర్గంలోని వంశీ ఇంటికి అర్ధరాత్రి సమయంలో తీసుకెళ్లినట్లు అక్కడి సీసీ కెమెరాల్లో నమోదైంది. మరునాడు.. 11న ఉదయం 9.52కు సత్యవర్ధన్‌ను వంశీ ఇంటి నుంచి కారులో బయటకు తీసుకెళ్లినట్లు రికార్డు అయ్యింది.

* **జైలులో వంశీ సెల్ వద్ద బందోబస్తు**

విజయవాడలోని జిల్లా కారాగారంలో భద్రతను మరింత పెంచారు. వంశీని ఉంచిన సెల్ వద్ద అదనంగా గార్డులను నియమించారు. అక్కడికి తోటి ఖైదీలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జైలులో బ్లేడ్ బ్యాచ్, గంజాయి కేసుల్లో నిందితులు ఉండడంతో వారి నుంచి హాని తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు. సెల్ వద్ద అడ్డుగా వస్త్రాన్ని కట్టారు. వంశీని ములాఖత్‌లో కలిసేందుకు వైకాపా అధినేత వైఎస్ జగన్ మంగళవారం జైలుకు రానున్నారు. బెంగళూరు నుంచి విజయవాడ చేరుకున్న అనంతరం నేరుగా కారాగారానికి వెళ్లి వంశీని కలవనున్నారు.

# రైలు, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే తొక్కిసలాట



దిల్లీ: కుంభమేళా జరిగే ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రైళ్ల పేర్లు ఒకేలా ఉండటంతో ప్రయాణికులు అయోమయానికి గురికావడం.. ప్లాట్‌ఫాం నంబరును ప్రకటించిన వెంటనే అది మారిందని భావించిన జనం ఒక్కసారిగా తోసుకు రావడంతోనే న్యూదిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట చోటుచేసుకుంది. మరోవైపు వారికి వ్యతిరేక దిశలో ఇరుకైన పాదచారుల వంతెన పై నుంచి వచ్చిన జనం జారి కిందనున్న వారిపై పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటనలో మృతుల సంఖ్య 18కి చేరుకుంది. ముగ్గురికి తీవ్రంగా, 27 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. మరణించిన వారిలో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులున్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున రైల్వేశాఖ పరిహారం ప్రకటించింది. ఘటనపై విచారణకు కమిటీని నియమించింది. మరోవైపు పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

కుంభమేళాకు వెళ్లే వారితో శనివారం రాత్రి న్యూదిల్లీ రైల్వే స్టేషన్‌లోని 14, 15వ ప్లాట్‌ఫాంలు కిక్కిరిసిపోయి ఉన్నాయి. 14వ నంబరు ప్లాట్‌ఫాంపైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావాల్సి ఉంది. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 12వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందని రైల్వే స్టేషన్‌లో ప్రకటన వెలువడిందని, దీంతో ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అదే అనుకుని జనమంతా 12వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వెళ్లాలని ఒక్కసారిగా తోసుకుంటూ వచ్చారని, అదే సమయంలో 14వ నంబరు ప్లాట్‌ఫాంపైకి భారీగా వస్తున్న జనం జారి వారిపై పడటంతో తొక్కిసలాట జరిగిందని రైల్వే బోర్డు సమాచార విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

కుంభమేళాకు వెళ్లేవారి కోసం గంటకు 1500 సాధారణ టికెట్ల చొప్పున జారీ చేయడంతో వారంతా ప్లాట్‌ఫాంలపైకి చేరుకున్నారు. ఇదీ స్టేషన్లో రద్దీకి కారణమైంది. రాత్రి 9.55 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ప్రయాణికుల వస్తువులు ప్లాట్‌ఫాంలపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయని, చెప్పులు, సగం తిన్న ఆహారం, చిన్న పిల్లల స్కూల్ బ్యాగులు ఉన్నాయని సహాయక సిబ్బంది తెలిపారు.

మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది.

తొక్కిసలాటపై విచారణకు ఉత్తర రైల్వేకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నర్సింగ్ దేవ్, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ పంకజ్ గంగ్వార్‌లతో రైల్వేశాఖ కమిటీని నియమించింది. వెంటనే విచారణ ప్రారంభించిన కమిటీ.. స్టేషన్‌లోని సీసీ టీవీ ఫుటేజ్‌లను భద్రపరచాలని ఆదేశించింది. దిల్లీ పోలీసులూ దర్యాప్తు ప్రారంభించారు. సీసీ టీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని వారు తెలిపారు.

మృతి చెందిన వారిలో ఐదుగురు భయాందోళనకు గురై ఊపిరాడక చనిపోయారని వైద్యులు తెలిపారు.

తొక్కిసలాటపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణాలను దాయాలని ప్రభుత్వం చూసిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోసారి రైల్వేశాఖ అసమర్థత బయటపడిందని వ్యాఖ్యానించింది.

**ఇరుకైన వంతెన:** 25 అడుగుల వెడల్పుతో 42 మెట్లున్న ఇరుకు పాదచారుల వంతెన కారణంగానే తొక్కిసలాట జరిగి 18 మంది ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీనికితోడు రైల్వేశాఖ అయోమయపు ప్రకటన, ఒకే పేరుతో ఉన్న రైళ్లవల్ల జనమంతా పరుగెత్తడంతో ప్రమాదానికి కారణమైంది. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన 3 రైళ్లు ఆలస్యం కావడమూ మరో కారణమని అంటున్నారు. జనం ఒక్కసారిగా తోసుకురావడంతో చాలా మంది చిక్కుకుపోయారని, కిందపడటంతోపాటు మెట్లపై నుంచి జారిపడ్డారని ప్రత్యక్ష సాక్షి జ్ఞానేంద్ర సింగ్ తెలిపారు. ఆగండి.. జనం చనిపోతున్నారని అరుస్తున్నా ఎవరూ ఆగలేదని వివరించారు.

## నేడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారీగా వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

భారీ కేక్‌ను కట్ చేస్తారు. వేడుకలకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పండ్ల పంపిణీ, అన్నదానం, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించనున్నాం" అని తలసాని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల్లోనూ నిరాశ

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్, భారాసలు ఓటమి భయంతో ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. భారాస హయాంలో శాసనమండలి ప్రాధాన్యాన్ని తగ్గించారు. భాజపా బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల తరఫున పోరాటం చేస్తారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అనేక పథకాల కింద నిధులు ఇస్తోంది. బయ్యారంలో లభించే ముడి ఇనుము నాణ్యత లేకపోవడం వల్ల ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేకపోతున్నాం. దేశంలో రేవంత్‌రెడ్డి తప్ప ఏ ముఖ్యమంత్రీ వారానికి ఒకసారి దిల్లీకి వెళ్లరు" అని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సమావేశంలో భాజపా బలపరిచిన నల్గొండ వరంగల్‌ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి, నాయకులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా భాజపా అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సమయం లేదు.. సమన్వయంతో పనిచేయండి

(మొదటిపేజీ తరువాయి)

రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి" అని చంద్రబాబు అన్నారు.

## మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ

దిల్లీ: సోమవారం తెల్లవారుజామున దేశ రాజధాని దిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో సంభవించిన స్వల్ప భూప్రకంపనలపై ప్రధాని నరేంద్రమోదీ (PM Modi) స్పందించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రధాని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరోసారి భూప్రకంపనలు వచ్చే సూచనలున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.0గా నమోదైంది.

## కేంద్ర రైల్వేమంత్రి వెంటనే రాజీనామా చేయాలి..రాఘవ్ చద్దా



న్యూదిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా స్పందించారు. ఈ ప్రమాదానికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాటి నివారణకు కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రైళ్లలో పెరుగుతున్న రద్దీ అంశాన్ని ఫిబ్రవరి 11న పార్లమెంటులో తాను లేవనెత్తినా.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు జరిగిన ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సాధారణ సమయాల్లోనే రైళ్లలో ప్రజలను ఆలుగడ్డ బస్తాల్లా కుక్కి పంపిస్తున్నారని అన్నారు. రైళ్లోని బాత్రూమ్‌లో కొంత స్థలం దొరికినా ప్రజలు అదే అదృష్టంగా భావిస్తారని పేర్కొన్నారు. మహాకుంభ్ లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో అయినా రద్దీని దృష్టిలో ఉంచుకొని రైళ్ల సంఖ్య పెంచాలని రైల్వేశాఖ ఆలోచించలేకపోయిందని దుయ్యబట్టారు. తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతుంటే ప్రయాణికులు తాము సురక్షితంగా ప్రయాణించగలమని ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలను ప్రశ్నించే భాజపాకు తన తప్పులు కనపడవా అని ప్రశ్నించారు.

* **రాజకీయ దుమారం రేపిన ఎల్జీ పోస్ట్..**

తొక్కిసలాట ఘటనలో 18మంది మృతిచెందిన విషయంపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ మొదట ఈ ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. అయితే నిమిషాల వ్యవధిలో ఆ పోస్ట్‌లోని మృతులకు సంబంధించిన ప్రస్తావన తీసేసి, తొక్కిసలాట దురదృష్టకరమని..బాధితులకు అందుతున్న సహాయక చర్యలను తాను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఎల్జీ ఎడిట్ చేసిన సోషల్ మీడియా పోస్ట్‌పై రాజకీయ దుమారం చెలరేగింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైల్వే వ్యవస్థలో లోపం వల్ల ఈ ప్రమాదం జరిగింది కాబట్టి మృతుల వివరాలు తెలియకుండా ఉండేందుకు ఎల్జీ ప్రయత్నిస్తున్నారని ఆప్ నేతలు ఆరోపించారు. కోట్లాది మంది దిల్లీ ప్రజలకు భాజపా ప్రభుత్వం బాధ్యత వహిస్తోందని..తన బాధ్యత నుంచి తప్పించుకోవడంలో సక్సేనా ఎంత నిపుణులనే విషయం ఆయన చేసిన ఈ ట్వీట్‌ను బట్టి తెలుస్తోందని అన్నారు.

* **దిల్లీ తొక్కిసలాట ఘటన.. రైల్వే మంత్రిని తొలగించాలని 'తృణమూల్' డిమాండ్**

న్యూదిల్లీ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘట నను కప్పిపుచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. రైల్వే శాఖ నిర్వహణ వైఫల్యంతో జరిగిన ఈ ఘటనలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. న్యూదిల్లీలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో ఇప్పటివరకు 18మంది మృతిచెందిన ఘటనపై మమతా బెనర్జీతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తూ.. 'ఎక్స్'లో పోస్టులు పెట్టారు. ఇది మాటల్లో చెప్పలేని విషాద ఘటన అని తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సాగరిక ఘోష్ అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటూ దేశ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు.

## మధురా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్
## నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మధురానగర్ లో ఆదివారం జరిగిన సమావేశంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగ కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వాకిటి అనిలారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దిరావత్ లింగం నాయక్, కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారిగా మెగావత్ శ్రీనివాస్ నాయక్, కార్యనిర్వాక కార్యదర్శులుగా సాయి పంతులు, తాత సుజాత, సంయుక్త కార్యదర్శులుగా విలాసాగర్ సుధాకర్, మా ఊరి ఈశ్వర్, హనుమ, నిమ్మ ఉదయ్ రెడ్డి, సలహాదారులుగా చంద్రశేఖర్, విజయ్, శ్రీనివాస్, మంతు నాయక్, కార్యవర్గ సభ్యులుగా అయ్యప్ప, శ్రీవాణి, లావణ్య, తాతారావు, ఆర్. ఉదయ్ కుమార్, సతీష్, నరసయ్య, శ్రీకాంత్ రెడ్డి, హరినాయక్, చంద్రారెడ్డి లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇతర కార్యవర్గ సభ్యులను చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి శాలువాలు కప్పి మధుర నగర్ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా పనిచేయాలని నూతన కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ కుటుంబాలు, మహిళలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమంకు తరలింపు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతిస్థిమితం లేని మహిళ ఉండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు. ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని కలెక్టర్‌కు స్థానికులు తెలిపారు. వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని, వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్లకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండేపల్లిలోని వృద్ధాశ్రమానికి తరలించారు.

## పక్కా ప్రణాళిక ప్రకారం హమ్ కింద రహదారుల పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **ఆర్ అండ్ బి రోడ్ల పరిశీలన**



ప్రజాస్ఫూర్తి,సిరిసిల్ల : పక్కా ప్రణాళిక ప్రకారం హైబ్రిడ్ అన్యూటి మోడల్ (హమ్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మర్రిమడ్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి.శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.




# విద్య.. క్రీడలు.. రెండింటిలో ట్రినిటీ ప్రతిభ అమోఘం

- **ట్రినిటీ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్**
- **అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్య.. క్రీడలు రెండు విభాగాల్లో ట్రినిటీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అమోఘమని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల శనివారం రాత్రి స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ బస్టాండ్ పక్కన పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. రంగురంగుల బెలూన్లను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నైనా జైస్వాల్ మాట్లాడుతూ శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసికంగా ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. పంచిన కొద్ది ధనం మాత్రం తరుగుతుందని, పంచిన కొద్ది విద్య పెరుగుతుందన్నారు. రాముడు అంతటివాడు రావణునికి నచ్చలేదు శిక్షణ కృష్ణుడు అంతటివాడు కంసుడికి నచ్చలేదని, అందరికీ నచ్చేలా ఉండడం సాధ్యం కాదన్నారు. అన్ని రంగాలలో విమర్శలు ఉన్నాయని, విమర్శలకు కృంగిపోవద్దని, తట్టుకొని నిలబడాలని సూచించారు. క్రమశిక్షణ, చిత్తశుద్ధి, పట్టుదల వంటి గుణాలను అలవర్చుకోవాలన్నారు. వాటితోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విద్యతో పాటు సమాజంలో మంచి, చెడు, తోటి వారికి సాయం చేసే గుణాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఫోన్ పిచ్చి గజ్జిగా మారిందని, అలవాటును మానుకోకపోతే జీవన రహదారి గజిబిజిగా మారుతుందన్నారు. యువత ప్రాణం లేని ఫోన్ తో పది గంటలు గడుపుతున్నారని, కానీ ప్రాణం ఉన్న అమ్మతో పది నిమిషాలు కూడా గడపడం లేదన్నారు. మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారొద్దని సూచించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని, వారి అభిరుచికి అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రినిటీ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడా విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల లను మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం వివిధ క్రీడ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,

## కాంగ్రెస్ ప్రభుత్వం
# మెడలు వంచైనా రోడ్డును సాధించుకుంటాం

- **కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్**
- **కెటిఆర్ సేన ఆధ్వర్యంలో చెవిలో పువ్వుతో వినూత్న నిరసన**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తరువాత ముస్తాబాద్, మద్దికుంట, మోహినికుంట గ్రామాల ప్రజలందరిని కలుపుకొని డబుల్ రోడ్డు కొరకు ఉద్యమించి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా రోడ్డును సాధించుకుంటామని కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ అన్నారు. ముస్తాబాద్ నుండి మోహినికుంట వరకు దుబ్బాక వెళ్లే రోడ్డు కోసం కెటిఆర్ సేన ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని ఆదివారం వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు కొరకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్ గతంలో 14 కోట్లు సాంక్షన్ చేయించారని గుర్తు చేశారు. ఆ పనుల కొరకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ అయిన రోడ్లను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో ఇచ్చి మరి రోడ్డును రద్దు చేసిందని ఆరోపించారు. ఆ రోడ్డును రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నల్గొండ జిల్లాకు తరలించకపోతే జిల్లా కాంగ్రెస్ నాయకత్వంకు సోయలేదని, నియోజకవర్గానికి 10 పైసలు తెచ్చింది లేదు కానీ వచ్చిన రోడ్లు కూడా కాపాడుకోలేక పోయారని విమర్శించారు. వారికి 13 నెలల సమయం ఇచ్చిన వారికి పనిచేసే సత్తా లేదని అందరికీ అర్థమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, నరేంద్ర చారి, పోతారం సతీష్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్, రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకు వచ్చిన తెలంగాణ జాతిపిత మాజీ సిఎం కెసిఆర్

- **కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకాన్ని ఏకం చేసి అమరణ నిరాహార దీక్షతో చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకు వచ్చిన తెలంగాణ జాతిపిత మాజీ సిఎం కెసిఆర్ అని కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కెటిఆర్ సేన ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కేక్ కట్ చేసి పంచారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ తెలంగాణను పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశారని, కేవలం అభివృద్ధిలోనే కాకుండా సంక్షేమం పెద్దపీట వేసి, రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని గడప లేకుండా అప్పుడే పుట్టిన పసి పిల్ల వాడి నుంచి పండు ముసలి వరకు పథకాలను అందించారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలన కొనసాగిస్తుందని, ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, సంవత్సరంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి రానుందని ఆకాంక్షించారు. మాజీ సిఎం కెసిఆర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, నరేంద్ర చారి, పోతారం సతీష్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్, రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు క్వింటాల్ బియ్యం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన బొల్లమోని వెంకటేష్ ఇటీవల మృతి చెందారు. మృతుడు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కావడంతో, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్ ఆదివారం కుటుంబ సభ్యులు కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటేష్ దశదినకర్మకు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రావుల స్వామి, శామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, నక్క శ్రీను, బండి రాజు, చింతల రాజు, సోప్పరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జల సాధన సమితి గ్రామ కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి సమావేశం ఆదివారం నిర్వహించారు. శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి చౌటుప్పల్ మండల కమిటీ నాయకులు మునుకుట్ల వెంకటేష్ గౌడ్, వరకాంతం పెంటారెడ్డి, ఎర్ర పెంటయ్య, ఎర్ర రాములుల ఆధ్వర్యంలో పీపల్ పహాడ్ గ్రామ జలసాధన సమితి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జలసాధన కమిటీ గౌరవ అధ్యక్షునిగా బొమ్మిడి నర్సిరెడ్డి. బద్దం అంజిరెడ్డి, అధ్యక్షునిగా చీర్క రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా మెట్టు మహేశ్వర్ రెడ్డి, రోషనగారి యాదయ్య, ఎర్ర బుచ్చయ్య, ఎర్ర శ్రీశైలం యాదవ్, చిలివేరు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా నూనె సహదేవ్ యాదవ్, కోశాధికారిగా రోషనగారి మల్లేష్ గౌడ్, కార్యదర్శులుగా. ఎర్ర యాదయ్య యాదవ్, నల్లంకి బుచ్చయ్య గౌడ్, బత్తుల కృష్ణ గౌడ్, భీముడి శ్రీనివాసరెడ్డిలు ఎన్నికయ్యారు

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

* గుమ్మడి నరసయ్య-కే సూర్యం




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కొత్తగూడెం ఉర్దూ భవన్ లో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు రైల్వే స్టేషన్ నుండి ఉర్దూగర్ వరకు కార్మిక, కళాకారుల ప్రదర్శన, చాలా ఉత్సాహంగా జరిగింది. యూనియన్ జెండాను ఆర్ మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రారంభ ఉపన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పాల్గొని మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక పాలన జరుగుతుందన్నారు. కేంద్రం పేరుతో రాష్ట్రం పేరుతో కేంద్ర స్కీములో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు రిటైర్డ్ బెనిఫిట్ కార్మికులకు ఇవ్వడం లేదని ఈ బడ్జెట్లో ఆ ప్రాధాన్యత లేదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజలు కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. ఇయాల ప్రజలు కార్మికులు ఈ దేశంలో సుఖ సంతోషాలతో లేరని వారి సమస్యలు ఎడల ప్రభుత్వాలు పట్టించుకున్నటువంటి పాపన పోవడం లేదన్నారు. కే సూర్యం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాను పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉచితాలు ఇవ్వొద్దు ఆనటం తగదు అన్నారు. ఇవాళ కూలి వాళ్లు దొరకడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా రైతు కూలీ కార్మికులకు చట్టాలు చేయకుండా వేతన ఫిక్స్ చేయకుండా న్యాయమూర్తులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. ఇవాళ కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారి పోతున్న వారి మీద సుప్రీంకోర్టు ఉదా సీదాగా ఉండడం సరికాదన్నారు సుమోటోగా కేసు తీసుకుని బ్యాంకులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మికులకు ఎనిమిది గంటలు పని లేకుండా సమ్మె హక్కు లేకుండా చేయడం సరికాదు అన్నారు కార్మికులకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకనగుణంగా 26వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా నామమాత్ర వేతనాలతో ఇలా కార్మికులను అర్ధాకలితో అలమటిస్తుంటే, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ మహాసభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, గడిపల్లి కృష్ణా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేయటం సరికాదు అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు బ్రిటిష్ ప్రభుత్వంలో కొట్లాడి సాధించుకున్నారని ఇప్పుడు కాలరాయడం సరైనది కాదని వారన్నారు. మహాసభలో అరుణోదయ కళాకారుల ఆటపాట మహాసభకు వచ్చిన కార్మికులను అలరింపజేశాయన్నారు. మహాసభ ప్రారంభానికి అధ్యక్షులు సంతాప తీర్మాన్నని ప్రవేశపెట్టగా కార్మికులు రెండు నిమిషాలు మౌనంపాటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులురమేష్, కోశాధికారి సతీష్, చంద్రశేఖర్, రాజశేఖర్ పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు శేషయ్య వేల్పుల రమేష్, గురునాథం, కోరం శాంతయ్య జరుపుల సుందర్, మల్సూర్, సిద్ధు, రాజేందర్, కుమార్, భారతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు తొలి సిఎం కెసిఆర్

- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్
- కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు తొలి సిఎం కెసిఆర్ అని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ అన్నారు. నేడు మాజీ సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో గల మత్తడి దుంకుతున్న చెరువు వద్ద కేటీఆర్ సేన ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి సిఎం కెసిఆర్ తెలంగాణ రైతాంగం కొరకు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టులను నింపి ఆ ప్రాజెక్టుల పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు, కుంటలను నింపడానికి కాలువలను తవ్వించి తెలంగాణ రైతాంగానికి నీటికష్టం లేకుండా చేసినటువంటి దార్శనికుడు, రైతు ప్రదాత కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, మద్దికుంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదిరె భూమయ్య, కదిరె తిరుపతి, కదిరె స్వామి గౌడ్, సూత్రం వేణు, దోనుకుల కరుణాకర్, సంఘం సునీల్, మండల దేవయ్య, గోక దేవరాజు, శాగల రాకేష్, కొర్రె సునీల్, నితిన్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, ఆంజనేయులు, నరేంద్ర చారి, పోతారం సతీష్, సంజీవ్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్, రాజు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## శిలాజ ఇంధనాన్ని పొదుపుగా ఉపయోగించాలి

* నల్గొండ జిల్లా ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ (ఐఓసీల్ ) సేల్స్ ఆఫీసర్ బి. దిలీప్ నాయక్




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : శిలాజ ఇంధనాన్నిపొదుపుగా ఉపయోగించాలని నల్గొండ జిల్లా ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ (ఐఓసీల్ )సేల్స్ ఆఫీసర్ బి. దిలీప్ నాయక్ అన్నారు. ఆదివారం కేంద్ర మినిస్ట్రీస్ ఆఫ్ పెట్రోలియం సహజ వనరుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సాక్ష్యం202425 వాక్ దాన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణం స్థిరమైన ఇంధన సమకల్పించే నిర్దేశాలను చేయాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ఇందన పొదుపును పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు,సిబ్బంది, డెలివరీ బాయ్స్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: నెహ్రూనగర్, పాల్వంచ నెహ్రూ నగర్ లోని నారాయణ పాఠశాలలో నారాయణ పాఠశాలల తెలంగాణ జి.ఎం ఏ. గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాఠశాలలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు మాట్లాడుతూ మా అందరికి ఆదర్శంగా ఉంటూ, మార్గదర్శిగా ముందుకు నడిపిస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి పుట్టిన రోజు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జోన్ ఏ.జి.ఎం రాంకీ ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవగా రోగులు, వృద్ధులు పిల్లలకు ఈ రోజు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, బ్రేడ్ పంపిణి చేశామని, కొత్తగూడెం శ్రీ సత్య సాయి అనాధ, వృద్ధాశ్రమంలో వారికి వృద్ధులు, అనాధ పిల్లలకు భోజనాలు ఏర్పాటుచేసి బ్రెడ్డు, పళ్ళు పంపిణి చేశామని తెలిపారు..ఈ సందర్భంగా ఎజిఎం రాంకీ మాట్లాడుతూ మా అందరి ఆత్మబంధువు, అజాత శత్రువు, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యం, నిండు నూరేళ్లు దీర్ఘాయుస్సు కోసం ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, అనూష, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా,అఫ్రీన్, నాగరాణి, నిఖిల, కావ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు భరోసా సెంటర్‌తో రక్షణ, భరోసా

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఘనంగా భరోసా సెంటర్ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల: బాధిత మహిళలకు భరోసా సెంటర్‌తో రక్షణ, భరోసా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనీలో బాధిత మహిళలు, బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతోపాటు వారికి పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్బంగా వార్షికోత్సవ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు,బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే ముందంజలో ఉన్నామని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎఓ పద్మ, డిసిర్బి ఎస్ఐ జ్యోతి, ఎస్ఐలు అశోక్, పృథ్వీందర్ గౌడ్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప, లీగల్ సపోర్ట్ అధికారి అనంత, సపోర్ట్ అధికారి స్వభావతి, వెన్నెల, రిసెప్షనిస్ట్ మల్లీశ్వరి, ఎఎన్ఎం పవణిత ఉన్నారు.

## స్వామి వారి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

* కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) :కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ స్వామి వారి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్, వెంకట్ , పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: మధ్యాహ్న భోజన పథకం అమలు , విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు అమలు విధానాలు పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు, బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ , ఫైనాన్స్ అధికారి శ్రీనివాస్ రావులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ , కార్యాలయ సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పరచడమే తన ధ్యేయం

* కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : ప్రజల సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని బి.ఆర్.ఎస్.పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వంమైనా ప్రజా సంక్షేమం కోసమే కృషి చేయాలన్నారు. రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు.. అనంతరం తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహ, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి, స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : సూరారం డివిజన్ వైష్ణవి నగర్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామి వారి అశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలను తొలగించి శుభాలను చేకూర్చే లక్ష్మి గణపతి స్వామివారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వేమన్ రెడ్డి, యాదగిరి, అధ్యక్షులు వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాధ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కు ప్రతిభా పురస్కారం..

* **సేవాఘడ్, సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణానికి చెందిన కవి, చిత్రకారుడు భూక్యా రాజేష్ ను అనంతపురం సేవా ఘడ్, సేవా లాల్ మహారాజ్ జయంతోత్సవాలలో ప్రతిభా పురస్కారంతో సన్మానించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతపురం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాస్ట్రో డా గజల్ శ్రీనివాస్ సేవాలాల్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు కె. జగన్నాథరావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్ చేతుల మీదుగా రాజేష్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు.గేయ రచన, గజల్ రచన, చిత్రలేఖనం, భాష, సంస్కృతి సాహిత్య రంగాలలో రాజేష్ చేస్తున్న కృషికి గాను ఈ పురస్కారం అందజేశారు.రాజేష్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కవులు, కళాకారులు, పుర: ప్రముఖులు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన సట్టు తిరుమలేష్



రాజపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల సీనియర్ నాయకులు, ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రబెల్లి ఫామ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాట్లాడారు. పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న సట్టు తిరుమలేష్ ను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు సట్టు తిరుమలేశ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## పిల్లల చదువులు బాధ్యతలు తీసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు,గీత కార్మికుడు పాల సిద్ధులు తాటిచెట్టు పై నుండి జారిపడి మృతి చెందగా ఆదివారం మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, నమిల ప్రజలు నాయకులు రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## మేడ్చల్‌లో దారుణం..
## నడిరోడ్డుపై యువకుడి దారుణ హత్య

మేడ్చల్ : నగరశివారు మేడ్చల్‌లో పట్టపగలు దారుణం జరిగింది. అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై ఓ వ్యక్తిని దారుణంగా కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం రేపింది. ఉమేష్ (25)ను ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని ఇద్దరు కత్తులతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఉమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలిలో హత్యకు గురైన యువకుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి రజతోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : గాజులరామారం చిత్తారమ్మ దేవి దేవాలయంలోని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి "రజతోత్సవ వేడుకలు (జాతర) ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్ , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





**మెట్కాని గూడ లో....**

గాజుల రామారం మెట్కాని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, మూసా ఖాన్, తారా సింగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, విజయ్, శ్రీశైలం, ప్రసాద్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శివ నాయక్, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్ రాజ్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదగిరి యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి, జి. కిషన్ రెడ్డి ని కలిసిన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీని అభివృద్ధి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి, జి. కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి, జి. కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని గతంలో కూడా బోనగిరిలో అనేక



విజయాలు సాధించామని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ పార్టీని ముందుకు తీసుకెళ్తావని ఆశిస్తూ ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని మంత్రి అన్నారు. శాయశక్తిలా కృషిచేసి పార్టీని అత్యంత ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి అశోక్ తో అన్నారు .. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు జిల్లా అధ్యక్షుని బాధ్యతలు అప్పగించినందుకు కేంద్ర మంత్రి,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, బిజెపి మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ కి ప్రత్యేకంగా రుణపడి ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వారిలో చంద్రశేఖర్ రెడ్డి, మేక రాంరెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు వున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం కిషన్ రెడ్డికి అందజేసి పుష్ప గుచ్చం తో సత్కరించారు. కిషన్ రెడ్డి అశోక్ గౌడును శాలువాతో సత్కరించారు.

## కలెక్టర్ విచారణ చేసి దామోదర్ ను సస్పెండ్ చేయాలి

* **టిఆర్ఎస్ రాజపేట మండలం పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

రాజపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట తహసిల్దార్ దామోదర్ లంచాలు తీసుకున్నట్లు చెప్పకనే చెప్పారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మండల ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన తహసీల్దార్ విచ్చల విడిగా అవినీతికి పాల్పడినట్లు




ఈనెల 9వ తేదీన సైబర్ క్రైమ్ పోలీసులను కొడుకు రాహుల్ ఆశ్రయించడంతో రుజువైందని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయని తహసిల్దార్ ఫేక్ ఫోన్ కాల్స్ తో డబ్బులు సమర్పించుకోవడం రిటైర్మెంట్ దగ్గరలో ఉందని తన కుమారుడు రాహుల్ తనకు తెలియకుండా నకిలీ ఏసీబీ అధికారులకు ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. రాజాపేట తహసిల్దార్ దామోదర్ నిర్వాకం జిల్లాకే మాయని మచ్చగా మారిందని, అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ విషయంపై వెంటనే స్పందించాలన్నారు. ప్రజల నుండి రైతుల నుండి తహసిల్దార్ తీసుకున్న లంచాల డబ్బులను రికవరీ చేసి తిరిగి వారికి ఇవ్వాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు. రాజాపేట మండలం టిఆర్ఎస్ పార్టీ ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు.



## అల్వాల్ మహేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల ఘన నివాళి

హైదరాబాద్ 16 ఫిబ్రవరి (ప్రజాస్ఫూర్తి): నాంపల్లి శాంతినగర్ కు చెందిన ఆల్వాల మహేందర్ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యుల ఘన నివాళి మధ్య నిర్వహించారు. మహేందర్ కుటుంబాన్ని శాశ్వతంగా విడిచి ఏడాది కావస్తున్నా ఆయన జ్ఞాపకాలు ఇంకా గుండెలను పిండేస్తున్నయని తల్లిదండ్రులు అల్వాల కమలమ్మ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డ కంకుదూరు రావడం భరించలేని వేదనగా ఉందని విచారం వ్యక్తం చేశారు. మల్లేష్ భార్య అల్వాల సరిత తన భర్తను జ్ఞాపకం చేసుకుని కన్నీరు మున్నీరయ్యారు. పిల్లలు వరుణ్ విగ్నేష్ తో పాటు తాను ఆయన గురించి ఏడవని రోజు లేదని, భర్త జ్ఞాపకాలు నిరంతరం నన్ను దహించే వేస్తున్నాయని పిల్లలు తండ్రి కోసం పడే వేదన, కష్టం మరి ఇంకెవరికి రాకూడదని ఆమె విచార వదనంతో తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు విశేషంగా పాల్గొని మహేంద్ర సంతాపం తెలియజేశారు.

## వివాహ మహోత్సవానికి హజరు కావాలని మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 23న కొంపల్లి హైందవ గౌరీక్ కన్వెన్షన్ లో జరిగే తమ కూతురు వివాహానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ని ఆదివారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. దానికి వారు స్పందించి తప్పకుండా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,



జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్-విజయవాడ
# జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు

తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర.. సూర్యాపేట సమీపంలోని దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఇవాళ్టి నుంచి ఈనెల 19 వరకు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద నుంచి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనాలు కోదాడ వద్ద మళ్లిస్తున్నారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా వాహనాలను అనుమతిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలన బీబీగూడెం మీదుగా మళ్లిస్తున్నారు.





# బార్లీ నీటితో ప్రయోజనాలెన్నో

ఎండలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వేడిమి తాపంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వేసవి వేడిని తగ్గించడానికి, ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడానికి బార్లీ వాటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. బార్లీ నీరు వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. గట్ బాక్టీరియాను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. మన ఆరోగ్యంలో గట్ బ్యాక్టీరియా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బార్లీ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల బాక్టీరాయిడ్స్ అనే గట్ బ్యాక్టీరియా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీర వేడిని తగ్గించి తక్షణ శక్తిని అందించే గుణాలు బార్లీ వాటర్‌లో మెండుగా ఉంటాయి. బార్లీలో ఫైబర్, క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, కాపర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు తగినతంగా కలిగి ఉంటాయి. సమ్మర్ లో బార్లీ వాటర్ తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉ



## అజీర్తిని దూరం చేస్తుంది

బార్లీ వాటర్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచి.. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు తమ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించేందుకు బార్లీ వాటర్ తాగొచ్చు. ఎండల ప్రభావం పడకుండా ఉండాలన్న, వడదెబ్బ తగలకుండా ఉండాలన్న ఈ నీళ్లు తాగాల్సిందే. బార్లీ నీళ్లు తాగితే జీర్ణాశయం కూడా చాలా శుభ్రపడుతుంది. అజీర్తి దూరమవుతుంది. పిల్లలకు బార్లీ నీళ్లు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. మలబద్దకం వంటి సమస్యలు దరి చేరవు. గర్భిణులు రోజూ బార్లీనీళ్లు తాగితే మరీ మంచిది. కాళ్ల వాపు సమస్య వారి దరిచేరదు. రోజులో ఉదయం, సాయంత్రం బార్లీ నీళ్లు తాగితే బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలసట కూడా త్వరగా రాదు. బరువు తగ్గాలనుకునే వారికి కూడా బార్లీ నీళ్లు బాగా ఉపయోగపడతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తాయి. దీని ద్వారా గుండె సంబంధిత వ్యాధులు దూరంగా ఉంటాయి. మహిళలను తరచూ బాధించే ప్రధాన సమస్య మూత్రనాళ ఇన్ఫెక్షన్. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ప్రతి రోజు ఉదయాన్నే గ్లాసు బార్లీ నీళ్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. మూత్రంలో ఇన్ఫెక్షన్లు కలిగే కారకాలు, వ్యర్థాలు బయటికి పోతాయి. చిన్న చిన్న రాళ్లు కూడా కరిగిపోతాయి.

## కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది

బార్లీ వాటర్ లేదా బార్లీ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. బార్లీలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను అణచివేసి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే రసాయనాలను టోకాల్స్ అని పిలుస్తారు. బార్లీ నీరు గుండె జబ్బుల సంభవాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎందుకంటే పానీయంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెపై ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడుతాయి. పానీయం గుండె జబ్బులు మరియు అధిక కొలెస్ట్రాల్ రెండింటినీ సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడుతుంది.



## రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది

బార్లీ నీరు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందని రుజువు చేసే వివిధ పరీక్షలు ఉన్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు శరీరంలో బ్లడ్ షుగర్ స్పైక్‌ను నియంత్రించడానికి తీపి లేని బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగాలి. బార్లీ నీరు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది, ముఖ్యంగా రక్తంలో చక్కెరను నిర్వహించడం ద్వారా మరియు పరిస్థితి వల్ల వచ్చే మరిన్ని వ్యాధులను నివారించడం. పానీయంలోని యాంటీ ఆక్సిడెంట్లు ఒక వ్యక్తిలో ప్రీ డయాబెటిస్‌ను రివర్స్ చేయడానికి కూడా సహాయపడతాయి. అయితే, పానీయంలో చక్కెర లేదా స్వీటెనర్లు లేవని నిర్ధారించుకోవాలి.



# జిమ్‌కు వెళ్తున్నారా..? ఈ విషయాలు తెలుకోండి

ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు ప్రయత్నిస్తుంటారు. ఇందులో భాగంగానే చాలా మంది ఉదయాన్నే జాగింగ్ , యోగాలు, జిమ్‌లకు వెళ్తున్నారు. డైలీ లైఫ్‌లో ఇది ఒక భాగంగా మారింది. కానీ ముఖ్యంగా సమ్మర్‌లో కొన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. చాలా మంది యువత ఉదయాన్నే జిమ్‌లకు వెళ్తారు. ఉదయం లేవగానే కొందరు బనానా తిని జిమ్‌కు వెళ్తారు. ఇది ఎంతో ప్రమాదకరం. ఇలా అస్సలు చేయకూడదు. అరటి తొందరగా జీర్ణం కాదు. అందుకు కేవలం పరగడుపున నీళ్లు తాగి జిమ్‌కు వెళ్లాలి. జిమ్‌లో కోచ్ చెప్పినట్లు విధంగా వర్కవుట్ చేయాలి.



కొందరు అతిగా వర్కవుట్లు చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు ఉండే ఫుడ్‌ను తీసుకోవాలి. జిమ్ తర్వాత గుడ్లు, బనానాలు తినవచ్చు. కానీ కొందరు ఓవర్ నైట్‌లో మంచి స్ట్రక్చర్ రావాలనుకుంటారు. దీనికోసం మాత్రలను వాడుతారు. ఇలాంటివి వాడటం వల్ల లేని ప్రమాదం కలుగుతుంది. జిమ్‌లలో కోచ్ చెప్పిన విధంగానే ఫుడ్ హ్యాబిట్లు అలవాటు చేసుకోవాలి. స్టేప్ బై స్టేప్ బరువులను పెంచుకుంటూ వర్కవుట్లు చేయాలి. కానీ కొందరు మాత్రం.. ప్రారంభించిన రోజునే భారీగా బరువులు ఎత్తుతుంటారు. దీని వల్ల కండరాలు పట్టేసుకుంటాయి. జిమ్ చేసేటప్పుడు లేదా జాగింగ్ చేసేటప్పుడు మధ్యలో గ్యాప్ ఇవ్వాలి.



గొంతు తడారి పోకుండా కొన్ని నీళ్లను తాగుతుండాలి. ఎక్కువగా బరువులు ఎత్తకుండా చూసుకోవాలి. కొందరికి బీపీ, డయాబెటిక్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి వారు ఎక్కువగా డాక్టర్ల సూచనల మేరకు మాత్రమే జిమ్‌లో వర్కవుట్లు చేయాలి. ముఖ్యంగా జిమ్‌లు, జాగింగ్‌లు చేసే వారు.. పెసర్లు, శనగలు, గుడ్లు, అరటి పండ్లు, పాలు, నాన్ వెజ్ ఎక్కువగా తీసుకోవాలి. రాత్రిపూట బాగా తినాలి. అదే విధంగా జిమ్‌లో గంటలు గంటలు వర్కవుట్స్ చేయకూడదు. ఇలా చేస్తే గుండె జబ్బులు, హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే సూచనలున్నాయి.

## టన్నుల కొద్దీ బంగారం కొంటున్న ఆర్బీఐ..



**న్యూఢిల్లీ:** 2024లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో బంగారం కొనుగోలులో ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద సంస్థగా నిలిచింది. కరెన్సీ అస్థిరతతో పాటు రీవాల్యుయేషన్ నష్టాన్ని తగ్గించే ఉద్దేశంతో నిల్వలను వైవిధ్యపరచడానికి ఆర్బీఐ బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. జనవరి 31 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 630.6 బిలియన్ల డాలర్లుగా ఉన్నాయి. అందులో బంగారం భాగం దాదాపు 70.89 బిలియన్ల డాలర్లు ఉన్నాయి. ఈ విలువ క్రమంగా పెరుగుతుంది. డిసెంబర్ 2024 చివరి నాటికి ఆర్బీఐ వద్ద బంగారం నిల్వ 876.18 టన్నులుగా ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా ప్రపంచ బులియన్ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ఇతర కేంద్ర బ్యాంకులు అలాగే బులియన్ డీలర్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేస్తాయి.

ఆర్బీఐ 2009లో అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి కొనుగోళ్లు చిన్న విడతలుగా జరిగాయి. ఆ తర్వాత 2024లో కొనుగోలు చేసిన బంగారమే రెండో స్థానంలో ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా బంగారాన్ని వాణిజ్య లేదా బులియన్ బ్యాంకులు, డీలర్లు, ఓపెన్ మార్కెట్ అలాగే రిఫైనర్లకు విక్రయిస్తాయి. అనేక బ్యాంకులు బంగారాన్ని విక్రయిస్తున్నప్పటికీ అవి నికర కొనుగోలుదారులుగా ఉన్నాయి. అయితే ఆర్బీఐ చాలా ఏళ్ల నుంచి బంగారాన్ని విక్రయించలేదు. 1991లో విదేశీ మారక ద్రవ్య సంక్షోభం సమయంలో, ఆర్బీఐ తన బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు 405 మిలియన్ల డాలర్ల రుణం పొందడానికి తాకట్టు పెట్టింది. అదే సంవత్సరంలో రుణాన్ని తిరిగి చెల్లించినప్పటికీ, ఆర్బీఐ బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఖజానాల్లోనే ఉంచింది.

ప్రపంచంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అతిపెద్ద బంగారు ఖజానాల్లో ఒకటి కలిగి ఉంది. ఇక్కడే అనేక కేంద్ర బ్యాంకులు బంగారాన్ని నిల్వ చేస్తాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ కూడా పెద్ద ఖజానాలను కలిగి ఉంది. విదేశాల్లో నిల్వ చేసిన బంగారాన్ని వ్యాపారం చేయడానికి, స్వాప్‌లలో ప్రవేశించడానికి, రాబడిని సంపాదించడానికి సులభంగా ఉపయోగించవచ్చు. అయితే గత సంవత్సరం ఆర్బీఐ విదేశీ ఖజానాల నుంచి 202 టన్నుల బంగారాన్ని తరలించింది. 2024 ఆర్థిక సంవత్సరం కోసం సెంట్రల్ బ్యాంక్ వార్షిక నివేదిక ప్రకారం భారతదేశంలో 308 మెట్రిక్ టన్నులకు పైగా బంగారం నిల్వ చేసింది. అలాగే బ్యాంకింగ్ శాఖ ఆస్తిగా మరో 100.28 టన్నులు స్థానికంగా ఉన్నాయి. అయితే మొత్తం బంగారు నిల్వల్లో 413.79 మెట్రిక్ టన్నులు విదేశాల్లో ఉంది.

## కొత్త టియాగో లుక్ అదరహో..

### 2025 మోడల్ ఈవీ విడుదల



**న్యూఢిల్లీ:** కొత్త టియాగో ఈవీ డిజైన్ లో పెద్దగా మార్పు రాలేదు. కొలతలు, వీల్ బేస్, బూట్ స్పేస్ అలాగే ఉన్నాయి. 3,769 ఎంఎం పొడవు, 1,677 వెడల్పు, 1,536 ఎంఎ ఎత్తు, 2400 ఎంఎం వీల్ బేస్, 240 లీటర్ల బూట్ స్పేస్ అలాగే కొనసాగాయి. బయట మార్పులకు సంబంధించి కొత్త మోడల్ ఎల్ఈడీ హెడ్ లైట్లు, ముందు బంపర్ కోసం గ్రిల్ పునర్మిర్మించారు. పాత మోడల్ లో క్లోజ్ ఆఫ్ గ్రిల్ పై ఉన్న ఈవీ బ్యాడ్జీని ఇప్పుడు ముందు డోర్లకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. పాత, కొత్త మోడళ్ల సైడ్ ప్రొఫైల్ లేఅవుట్ దాదాపు ఒకేలా ఉన్నప్పటికీ, కొత్త మోడల్ లో జీపీఎస్ తో కూడిన షార్క్ ఫిన్, 14 అంగుళాల వీల్ కవర్లు అదనంగా కనిపిస్తున్నాయి. వెనుక వైపు భాగం పాత కారు మాదిరిగానే ఉంది. టియాగో ఈవీ లేటెస్ట్ మోడల్ కొత్త రంగుల్లో అందుబాటులోకి వచ్చింది. చిల్ లైమ్, అరిజోనా బ్లూ, సూపర్ నోవా కాపర్ షేడ్స్ తో తీసుకువచ్చారు. అలాగే ప్రిస్టైన్ వైట్, డేటోనా గ్రే, టీల్ బ్లూలను పాత మోడల్ నుంచి తీసుకున్నారు.

**ఇంటీరియర్:** కొత్త మోడల్ లోపలి భాగంలోని ఇంటిరియల్ లో మార్పులు చేశారు. టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్ ఆకట్టుకుంటోంది. సీట్ కవర్లు కొత్త రంగులో ఆకర్షణీయంగా ఉన్నాయి.

**ఫీచర్లు:** టియాగో 2025 మోడల్ లో కొత్త ఎల్ఈడీ హెడ్ లైట్లు, 10.25 అంగుళాల సమాచార వ్యవస్థ, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిట్ ఆటో, 45 డబ్ల్యూ యూఎస్ బీ-సీ చార్జింగ్ పోర్టు ఉన్నాయి. భద్రతా పరంగా పార్కింగ్ సెన్సార్లు, హిల్ హూల్డ్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఈఎస్పీ) కలిగిన హెచ్ డీ రియల్ వ్యూ కెమెరా అమర్చారు.

**ప్రత్యేకతలు:** బ్యాటరీ ప్యాక్ పాత కారులో 19.2 కేడబ్ల్యూహెచ్ కాగా, కొత్త మోడల్ లో 24 కేడబ్ల్యూహెచ్ ఏర్పాటు చేశారు. ఫుల్ చార్జింగ్ తో పాత మోడల్ 223 కిలోమీటర్లు, కొత్త మోడల్ 293 కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి.

**ధర:** టియాగో కొత్త మోడల్ రూ.8 లక్షల నుంచి 11.14 లక్షల (ఎక్స్ ఫోరూమ్) మధ్య ధరలో అందుబాటులో ఉంది. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న ఎంజీ కామెట్ ఈవీ, సిట్రోయెన్ ఈసీ3లతో పోటీ పడనుంది. పాత టియాగోతో పోల్చితే కొత్త మోడల్ లో గణనీయమైన మార్పులు లేవు. డిజైన్, ఇంటిరియర్ పరంగా కొన్ని మార్పులు చేశారు. అయితే కొత్త మోడల్ కొంచెం ఎక్కువ రేంజ్ ఇస్తుంది.

## స్కూటర్ మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్..

### స్టోరేజీ కూడా ముఖ్యమే..!



**న్యూఢిల్లీ:** బజాజ్ చేతక్ ఈవీ స్కూటర్ 26 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్‌ను అందిస్తుంది. ముఖ్యంగా ఓపెన్-ఫేస్ హెల్మెట్ లేదా రోజువారీ నిత్యావసరాలకు సరిపోతుంది. సరికొత్త చేతక్‌లో 4 కేడబ్ల్యూ మోటార్‌తో వస్తుంది. అలాగే ఈ స్కూటర్ 126 కిలోమీటర్ల మైలేజ్‌తో గరిష్టంగా 73 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. దృఢమైన ఆల్-మెటల్ ఫ్రేమ్, కీలెస్ ఇగ్నిషన్ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ, వేగవంతమైన ఛార్జింగ్ సామర్థ్యాలను ఈ స్కూటర్ ప్రత్యేకతలు.

స్కూటర్ల ఎస్‌యూవీ పేర్కొనే రివర్ ఇండీ 43 లీటర్ల బూట్ స్పేస్‌తో వస్తుంది. 12 లీటర్ల ఫ్రంట్ గ్లోవ్‌బాక్స్‌తో ఆకట్టుకుంటుంది. 6.7 కేడబ్ల్యూ మోటారుతో శక్తిని పొందే ఈ స్కూటర్ 90 కి.మీ గరిష్ఠ వేగంతో వెళ్లతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 120 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఇండీలో ట్విన్ ఫ్రంట్ ఫుట్‌పెగ్‌లు, ఎల్ఈడీ డ్యాష్‌బోర్డ్, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్‌లు వంటి ఫీచర్లు ప్రత్యేకంగా నిలుస్తాయి.

టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ 32 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్‌తో వస్తుంది. పట్టణ ప్రయాణీకులకు అనుకూలంగా ఉండే ఈ స్కూటర్ 4.4 కేడబ్ల్యూ మోటారుతో వస్తుంది. 82 గరిష్ట వేగంతో దూసుకుపోయే ఈ స్కూటర్ 145 కిలోమీటర్ల మైలేజ్‌ను ఇస్తుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్‌లపై ఐసీసీ కీలక నిర్ణయం

### ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ

### భారత్ ఆడే మ్యాచ్‌లకు అదనంగా టికెట్ల జారీ

### ఫైనల్ మ్యాచ్‌కు ఇంకా టికెట్లు విడుదల చేయలేదన్న ఐసీసీ



**న్యూఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి మరో మూడ్రోజుల్లో తెరలేవనుంది. ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఇది వన్డే ఫార్మాట్ లో జరిగే టోర్నీ. కాగా, ఈ మెగా ఈవెంట్ లో భారత్ ఆడే మ్యాచ్ ల విషయంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. భారత జట్టు ఈ టోర్నీలో ఆడే మ్యాచ్ లకు అదనపు టికెట్లు విడుదల చేయాలని నిర్ణయించింది. హైబ్రిడ్ మోడ్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు గ్రూప్-ఏలో ఉంది. భారత్ ఈ నెల 20న బంగ్లాదేశ్ తో, ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో, మార్చి 2న న్యూజిలాండ్ జట్టుతో లీగ్ దశ మ్యాచ్ లు ఆడనుంది. ఈ మ్యాచ్ లకు ఇప్పటికే టికెట్లనువిడుదల చేసిన ఐసీసీ... తాజాగా అదనపు టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. టీమిండియా ఫ్యాన్స్ కు ఇది నిజంగా శుభవార్తే.

కాగా, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అన్ని మ్యాచ్ లు దుబాయ్ లో ఆడనుంది. ఒకవేళ భారత్ ఫైనల్ చేరితే... ఫైనల్ మ్యాచ్ పాకిస్థాన్లో కాకుండా దుబాయ్ లోనే జరుగుతంది. ఈ టైటిల్ మ్యాచ్ టికెట్లపైనా ఐసీసీ స్పందించింది. సెమీఫైనల్ మ్యాచ్ లకు పరిమితంగా టికెట్లు అందుబాటులో ఉన్నాయని, ఫైనల్ మ్యాచ్ కు ఇంకా టికెట్లు విడుదల చేయలేదని చెప్పింది.

ఫైనల్ మ్యాచ్ జరిగేది లాహోర్ లోనా, దుబాయ్ లోనా అనేది టీమిండియాపైనే ఆధారపడి ఉంటుందని వెల్లడించింది. సెమీస్ లో టీమిండియా ఓడిపోతే... ఫైనల్ మ్యాచ్ లాహోర్ లో జరుగుతుందని... సెమీస్ లో టీమిండియా గెలిస్తే... ఫైనల్ మ్యాచ్ కు దుబాయ్ వేదికగా నిలుస్తుందని వివరించింది. అందుకే, సెమీఫైనల్ మ్యాచ్ జరిగాకే ఫైనల్ మ్యాచ్ టికెట్లపై ఓ స్పష్టత వస్తుందని ఐసీసీ పేర్కొంది.

## బుమ్రా కోసం రోహిత్ త్యాగం..

### అనుకున్నది సాధించిన బీసీసీఐ



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ బోర్డు ఏదైనా అనుకుంటే సాధించే వరకు వదలదని అంటుంటారు. మరోమారు ఇది ప్రూవ్ అయిందని.. కెప్టెన్ రోహిత్ శర్మ విషయంలో బోర్డు అనుకున్నది సాధించిందని తెలుస్తోంది.

రోహిత్ శర్మ.. అటు బ్యాటర్‌గా, ఇటు సారథిగా దూసుకెళ్తున్నాడు. బ్యాట్‌తో మ్యాజికల్ నాక్స్ ఆడుతూనే.. కెప్టెన్‌గానూ జట్టును విజయపథాన నడిపిస్తున్నాడు. అయితే కెప్టెన్‌గా అతడు ఈ స్థాయిలో సక్సెస్ అవడంలో చాలా మంది ఆటగాళ్ల పాత్ర ఉంది. విరాట్ కోహ్లీ నుంచి మహ్మద్ షమి వరకు కీలక ప్లేయర్లంతా రాణించడం వల్లే ఇది సాధ్యం అవుతోంది. అయితే హిట్‌మ్యాన్ ట్రంప్‌కార్డ్ మాత్రం జస్‌ప్రీత్ బుమ్రానే. ప్రత్యర్థుల బెండు తీసేందుకు పేసుగుర్రాన్ని బాగా వాడుకుంటూ వస్తున్నాడు రోహిత్. అయితే ఇప్పుడు బుమ్రా వంతు వచ్చిందని తెలుస్తోంది. ఇన్నాళ్లూ జస్‌ప్రీత్ సేవల్ని వినియోగిస్తూ వచ్చిన హిట్‌మ్యాన్.. ఇప్పుడు అతడి కోసం త్యాగానికి సిద్ధమయ్యాడని ప్రచారం జరుగుతోంది. తనకు అండగా నిలబడిన సలార్ కోసం వరద సారథ్యాన్ని వదిలేయనున్నాడని వినిపిస్తోంది.

**కొత్త కెప్టెన్!**

బుమ్రాను టెస్టులకు రెగ్యులర్ కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐ ఫిక్స్ అయిందట. త్వరలో జరిగే ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా నాయకత్వంలోనే లాంగ్ ఫార్మాట్ బరిలోకి దిగనుందట టీమిండియా. ఇప్పటివరకు సారథిగా కొనసాగుతూ వచ్చిన రోహిత్‌ను ఇక మీదట టెస్టులకు దూరంగా ఉంచుతారట. కేవలం వన్డేల్లోనే అతడ్ని కంటిన్యూ చేయాలని భావిస్తున్నారట. ఈ విషయం రోహిత్‌కు కూడా చెప్పారని.. అందుకు అతడు ఓకే చెప్పాడని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత నుంచి హిట్‌మ్యాన్ వన్డేలకే పరిమితం అవుతాడని సమాచారం. స్నేహితుడు బుమ్రా కోసం అతడు సారథ్యంతో పాటు తన స్థానాన్ని త్యాగం చేస్తున్నాడని తెలుస్తోంది.

**టెస్టులకు గుడ్‌బై!**

ఆసీస్ టూర్‌లో గాయపడిన బుమ్రా కోలుకున్నా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. బీసీసీఐ తలచుకుంటే అతడ్ని చాంపియన్స్ ట్రోఫీలో ఆడించేదట. కానీ ఇకపై బుమ్రా సేవల్ని ఎక్కువగా టెస్టులకే వినియోగించాలని భావిస్తోందట.

### టీమిండియాలో సూపర్ స్టార్

## సంస్కృతిని తప్పుబట్టిన అశ్విన్

### క్రికెటర్లు నటులు, సూపర్ స్టార్‌లు కాదన్న అశ్విన్

### భారత క్రికెట్‌లో అనేక అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యలు

### సాధారణ ప్రజల మాదిరిగానే జీవన విధానం కొనసాగించాలని సూచన



**న్యూఢిల్లీ:** టీమిండియాలో పెరుగుతున్న సూపర్ స్టార్ సంస్కృతిని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుబట్టారు. ఒక హిందీ యూట్యూబ్ ఛానల్‌తో ఆయన మాట్లాడుతూ క్రికెటర్లు నటులు, సూపర్ స్టార్లు కాదని కేవలం క్రీడాకారులు మాత్రమేనని అన్నారు. ఆటగాళ్లు నేల విడిచి సాము చేయకూడదని సూచించారు. జట్టులో ఎవరైనా ఆటగాడు సెంచరీ సాధిస్తే అది అతని గొప్పతనమేమీ కాదని అభిప్రాయపడ్డారు.

క్రీడాకారులు రోజువారీ జీవితంలో భాగమేనని గుర్తుంచుకోవాలని, మన లక్ష్యాలు వీటికన్నా ఎక్కువగా ఉండాలని ఆయన సూచించారు. భారత క్రికెట్‌లో అనేక అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానంగా జట్టులో ఎవరూ ఇలాంటి స్టార్ కల్చర్‌ను ప్రోత్సహించకూడదని ఆయన సూచించారు. సాధారణ ప్రజల మాదిరిగానే జీవన విధానం కొనసాగించాలని కోరారు.

## డోపింగ్‌లో దొరికిన ఏడాది తర్వాత...

### వరల్డ్ నెంబర్ వన్ యానిక్ సిన్నర్‌పై మూడు నెలల నిషేధం

### ఏడాది క్రితం డోపింగ్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చినా వేటు వేయని ఐటీఐఏ

### ఐటిఐఏ తీరుపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్)లో అప్పీల్ చేసిన వాడా

### వాడాతో సిన్నర్ ఒప్పందంతో మూడు నెలల నిషేధానికి అంగీకారం



**న్యూఢిల్లీ:** డోపింగ్‌లో పట్టుబడిన ఏడాది తర్వాత ప్రపంచ నెంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్ యానిక్ సిన్నర్ మూడు నెలల నిషేధం ఎదుర్కొన్నాడు. గత సంవత్సరమే యానిక్‌పై డోపింగ్ ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో ఆయనకు నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చినా నిషేధం నుంచి తప్పించుకున్నాడు. ఇప్పుడు ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీతో సిన్నర్ ఓ అంగీకారానికి వచ్చి మూడు నెలల నిషేధానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత నెలలో సిన్నర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచాడు.

గత ఏడాది డ్రగ్స్ వాడినట్లు సిన్నర్‌పై ఆరోపణలు వచ్చాయి. టెస్టులోనూ అప్పుడు పాజిటివ్‌గా నిర్ధారణ అయినప్పటికీ తెలియకుండా జరిగినట్లు చెప్పడంతో అంతర్జాతీయ టెన్నిస్ ఇంటెగ్రిటీ ఏజెన్సీ సిన్నర్‌పై నిషేధం వేటు వేయలేదు. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల స్థాయిని బట్టి నిర్ణయాలు వేరుగా ఉంటున్నాయంటూ టెన్నిస్ స్టార్ నిక్ కిర్గియోస్ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలో ఐటీఐఏ తీరుపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌లో ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) అప్పీలు చేసింది. అయితే, వాదనలను వచ్చే ఏప్రిల్ నెలలో వింటామని కాస్ పేర్కొంది.

ఈ క్రమంలో వాడా, సిన్నర్ అంగీకారానికి వచ్చారు. దీంతో అతనిపై మూడు నెలల నిషేధం విధిస్తూ ఐటీఐఏ నిర్ణయం తీసుకుంది. మూడు నెలల నిషేదం కారణంగా ఫిబ్రవరి 9 నుంచి మార్చి 4 వరకు సిన్నర్ కు ఏ టోర్నీలోనూ ఆడే అర్హత లేదు. ఫ్రెంచ్ ఓపెన్ ఈ ఏడాది మే 25 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో నిషేధం పూర్తి చేసుకుని బరిలోకి దిగేందుకు సిన్నర్ సిద్ధమవుతాడు.



## వీరమల్లులో మాస్ ఎలిమెంట్స్‌కు లోటే ఉండదు: నిధి అగర్వాల్

**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరిహర వీరమల్లు సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి, ఏఎం రాధాకృష్ణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించనుంది. ఇదిలా ఉంటే తాజాగా వీరమల్లు సినిమా నుంచి మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే ఈ పాట రొమాంటిక్ గా ఉంటుందని, ఈ పాటలో పవన్ కళ్యాణ్ తో కలిసి నిధి స్టెప్పులేయనుందని రిలీజ్ చేసిన పోస్టర్ ను బట్టి అర్థమవుతుంది. వీరమల్లు సెకండ్ సాంగ్ ఫిబ్రవరి 24న రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే ఈ చిత్ర హీరోయిన్ రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నిర్వహించిన ట్విట్టర్ స్పేస్ లో పాల్గొని సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. హరిహర వీరమల్లు టీజర్ లో మీరు చూసింది శాంపిల్ మాత్రమేనని, సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లను ఆడియన్స్ కోసం దాచిపెట్టినట్టు నిధి వెల్లడించింది. ఇప్పటివరకు సినిమా నుంచి దేన్నీ పెద్దగా రివీల్ చేయలేదని, వీరమల్లులో ఎన్నో ట్విస్టులుంటాయని అమ్మడు తెలిపింది. కథ ఎక్కడా సాగదీసినట్టు అనిపించదని స్క్రీన్ ప్లే చాలా బావుంటుందని నిధి చెప్పింది.

వీరమల్లు సినిమాలో ఓరంగజేబు ట్రాక్ కొంచెమే ఉంటుందని, సినిమా మొత్తం దాని గురించే కాదని చెప్పిన నిధి, మూవీలో తన పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, ఇప్పుడు రిలీజ్ చేసిన పోస్టర్ మొదటి రోజు షూట్ చేసిందని తెలిపింది. వీరమల్లులో పంచమిగా తన పాత్ర ఇప్పటివరకు చేసిన అన్ని పాత్రల్లో ది బెస్ట్ అని చెప్తున్న నిధి, పవన్ కళ్యాణ్ నటనను చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపింది. కేవలం కొద్ది నిమిషాల్లోనే ఆయన సీన్ కోసం రెడీ అయిపోవడం చూసి తాను షాకయ్యానని నిధి అంది. కొల్లగొట్టినాదిరో సాంగ్ ను చాలా భారీ సెట్ లో తెరకెక్కించారని, ఇదొక డ్యాన్స్ నెంబర్ అని, వీరమల్లులో ఈ పాటతో పాటూ మరికొన్ని డ్యాన్స్ నెంబర్లున్నాయని, ఫ్యాన్స్‌కు మాస్ ఎలిమెంట్స్ కొదువే ఉండదని, ఇంతకంటే సినిమా గురించి తాను ఎక్కువ మాట్లాడకూడదని, సినిమా షూటింగ్ దాదాపు పూర్తి కావాల్సి వస్తుందని నిధి వెల్లడించింది.

### ఓటీటీలోకి మరో మలయాళం
## బ్లాక్ బస్టర్ 'మార్కో'

**టాకీస్:** మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో కూడా విడుదల చేయగా.. మంచి వసుళ్లను రాబట్టింది.



ఇదిలావుంటే ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో మార్కో అందుబాటులో ఉంది. అయితే ఈ సినిమా మరో ఓటీటీలో కూడా రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా ఈ నెల 21 నుంచి మార్కో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

### తమిళ కమెడియన్
## యోగిబాబుకు ప్రమాదం..



**టాకీస్:** కోలీవుడ్ స్టార్ కమెడియన్ యోగిబాబు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. తమిళనాడులోని రాణి పేట సమీపంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి, డివైడర్ ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇక ఈ ప్రమాదంలో యోగిబాబు క్షేమంగా ఉన్నాడని పోలీసులు తెలిపారు. యోగి సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు యోగిబాబు. ఆ తర్వాత ఆవారా, వేలాయుధం, ఆటకత్తి, షారుఖ్ చెన్నై ఎక్స్‌ప్రెస్, కోమామావు కోకిలా, లవ్ టుడే, జైలర్, బీస్ట్, వారసుడు, మండేలా వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

## శివ కార్తికేయన్-మురుగదాస్ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్

టాకీస్: తమిళ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన కెరియర్‌లో ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించాడు. ఆయన దర్శకత్వంలో వచ్చిన గజిని, తుపాకీ, కత్తి లాంటి సినిమాలు అయితే కోలీవుడ్ ఇండస్ట్రీ హిట్లుగా నిలిచాయి. ఇక తెలుగులో చిరంజీవితో స్టాలిన్.. మహేష్ బాబుతో స్పైడర్ మూవీని తెరకెక్కించారు. హిందీలో కూడా మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్‌తో గజిని రీమేక్ చేశారు. ఇక చాలా రోజులుగా డైరెక్షన్‌కు దూరంగా ఉంటున్న మురుగదాస్ తాజాగా ఒక ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. నటుడు శివకార్తికేయన్-మురుగదాస్ కాంబోలో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఎస్‌కే23 అంటూ ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో సప్త సాగర దాచే ఎల్లో(సప్త సాగరాలు దాటి) ఫేమ్ రుక్మిణి వసంత్ కథనాయికగా నటిస్తుండగా. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్‌తో పాటు గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌ను ఫిబ్రవరి 17న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




### ఎన్టీఆర్, ఘంటసాలను తెలుగు తెరకు పరిచయం చేసిన
## అలనాటి నటి కృష్ణవేణి కన్నుమూత





**టాకీస్:** ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి. లీలా వంటి ఎంతోమందిని సినీ పరిశ్రమకు పరిచయం చేసిన అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి (102) కన్నుమూశారు. ఆదివారం ఉదయం ఫిల్మ్‌నగర్‌లోని ఆమె నివాసంలో తుదిశ్వాస విడిచారు. కృష్ణవేణి మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సినీ పరిశ్రమకు ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్‌టీఆర్, ఘంటసాల, గాయని పి. లీలా వంటి ప్రముఖులను 'మనదేశం'తో ఆమె తెలుగు తెరకు పరిచయం చేశారు. ఆ సినిమాకు ఓ వైపు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూనే ఎన్‌టీఆర్‌కు జంటగా అందులో నటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో 1924 డిసెంబర్ 24న కృష్ణవేణి జన్మించారు. ఆమె తండ్రి వైద్యుడిగా పనిచేశారు. కృష్ణవేణి డ్రామా ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. 1936లో విడుదలైన 'సతీ అనసూయ'తో బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టారు. సినిమా అవకాశాల్లో భాగంగా కృష్ణవేణి కుటుంబం చెన్నైలో స్థిరపడింది. 1939లో మీర్జాపురం జమీందార్‌తో ఆమె వివాహం జరిగింది. భర్తకు చెందిన శోభనాచల స్టూడియోస్ సారథ్యంలో పలు సినిమాలకు కృష్ణవేణి నిర్మాతగా వ్యవహరించారు. 'దక్షయజ్ఞం', 'జీవన జ్యోతి', 'భీష్మ', 'గొల్లభామ', 'ఆహుతి' వంటి చిత్రాల్లో ఆమె నటించారు.




### పవన్ కళ్యాణ్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్..

టాకీస్: టాలీవుడ్ సినీ ప్రియులకు ఆమె బాలనటిగా సుపరిచితమే. కానీ ఇప్పుడు హీరోయిన్ గా వెండితెరపై సత్తా చాటుతుంది. కథానాయికగా హిట్స్ అందుకుంటూ ప్రేక్షకులకు మరింత దగ్గరవుతుంది. ఆ బ్యూటీ మరెవరో కాదండి.. హీరోయిన్ కావ్య కళ్యాణ్ రామ్. ఒకప్పుడు తెలుగులో ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా అలరించిన కావ్య కళ్యాణ్ రామ్.. ఆ తర్వాత మసూద సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత బలగం సినిమాతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటుంది అనుకున్నారు అంతా. కానీ అలా జరగలేదు. బలగం మూవీ తర్వాత ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడు ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ లుక్స్ లోనూ నెట్టింటిని హీటెక్కిస్తుంది ఈ బ్యూటీ. అందం, అభినయంతో అట్రాక్ట్ చేస్తోంది కావ్య.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.